# 2

# గొప్ప కార్యములు చేసిన వ్యక్తి

## (2 రాజులు 2:19-25; 8:4)

ఏలీయా ప్రదర్శించిన గొప్ప పరిచర్యముందు ఎలీషా చేసిన పని వీగిపోయింది. ఏలీయా పేరు క్రొత్త నిబంధనలో ముప్పైసార్లకు పైగా ప్రస్తావించబడినది, ఎలీషా పేరు ఒకే ఒక సారి ప్రస్తావించబడినది (లూకా 4:27). పాఠాలు చెప్పే పంతుళ్ళు బోధలు చేసే బోధకులు "ఎలీషా" అనడానికి బదులు "ఏలీయా" అని తడుముకోకుండ అనేస్తారు (నేను కూడ అలా చేశాను). ఎలీషా యొక్క సేవా ఉద్దేశము, అతను చేస్తున్న అద్భుతాల స్థాయి లేదా అతని తరం పై అతని సేవాప్రభావం ఎంతో మందికి తెలియదు. ఎలీషా సుదీర్ఘ సేవా కాలం ఏలీయాను మించి పోయింది. (ఉదాహరణకు అతడు ఏలీయా వద్ద పనినేర్చుకున్న పది సంవత్సరాలు గనుక కలుపుకుంటే మొత్తం ఏభై సంవత్సరాలు అని తేలుచున్నది.) ఎలీషా చేసిన అద్భుతాలను గనుక మనం చూస్తే అవి ఏలీయా చేసినట్లు ఆపాదించిన అద్భుతాలకంటే మించివున్నాయి. రెండింతలుగావున్నాయి అని గ్రహించవచ్చు.

ఒక సందర్భంలో ఎలీషా యొక్క శిష్యుడు గేహజీ ఇశ్రాయేలు రాజు సన్నిధిలో కనబడ్డాడు. అతడు ప్రవక్తనుండి రాజుకు వర్తమానాన్ని చేరవేయడానికి పంపించబడ్డాడు. గేహజీ అక్కడున్నప్పుడు రాజు యిలా అన్నాడు, "ఎలీషా చేసిన గొప్ప కార్యములన్నిటిని నాకు తెలియజెప్పుమని ఆజ్ఞనిచ్చి యుండెను" (2 రాజులు 8:4). ఆ రోజున ఆ సమయంలో ఎలీషా గనుక అక్కడున్నట్టయితే ఆ గురి పాలకుని మాటల శ్రేణిని యింకా వివరణాత్మకంగా మార్చివుండేవాడు: "దేవుడు ఎన్నో గొప్ప కార్యాలు చేశాడు" అని. ఔను ఖచ్చితంగా "గొప్ప కార్యాలు" చేయడానికి దేవుడు ఎలీషాకు సామర్థ్యమిచ్చాడు.

ఎలీషా చేసిన "గొప్ప కార్యాలన్నింటిని" కలిపి ఒక్క మాటలో చెప్పాలంటే అవి "సహాయక అద్భుతాలు." ఈ అద్భుతాల వెనుక ఉన్న సందేశాన్ని మనం గ్రహించినట్టయితే "శ్రద్ధ వహించే దేవుడు" అని అర్థమవుతుంది. ఆయా సందర్భాల్లో ఎలాగైనా, ఎలీషా పరిచర్యలో అస్పష్టత లేక పోలేదు. ఏలీయా వ్యక్తిత్వానికి యితని వ్యక్తిత్వానికి ఎంతో తేడావుంది. అంత మాత్రాన ఎలీషా సేవాసక్తి లేనివాడని, మృదువుగా "ఎంతో ఉదాత్తంగా" ఉండే ప్రవక్త అని మాత్రం భావించరాదు. సర్వశక్తుడైన వానిమీద ప్రజలు తిరుగుబాటు చేసినప్పుడు అతడు వారి శిక్షార్థమై దేవుని ప్రతినిధిగా వాడబడినాడు. అందువల్ల ఎలీషా యొక్క సందేశం రెండు విధాలుగా ఉందని మనం గ్రహించాలి:

- దేవుడిని గౌరవించండి, ఆయన యొక్క వర్తమానికుని అతని సందేశాన్ని గౌరవించండి – అప్పుడు మీరు ఆశీర్వదింపబడెదరు.
- దేవుడిని గౌరవించలేకపోయారా, ఆయన యొక్క వర్తమానికుని, అతని సందేశాన్ని లెక్కచేయక పోయారా – మీరు శపించబడెదరు.

ఈ పాఠంలో ఎలీషా ప్రారంభంలో చేసిన రెండు అద్భుతాలు గురించి పఠనం చేస్తాం.

ఈ సందేశాలను పరిశుద్ధాత్ముడే మనకు వివరించడానికి ఎంపికచేసుకొన్నాడు.

**గౌరవనీయులపై ఆశీర్వాదం: నీటివూటను బాగుచేయుట (2:19-22)**

ఇంతకు ముందు పాఠం, ఎలీషా ఆ ఏబదిమంది ప్రవక్తల శిష్యులను కోపగించుకోవడంతో ముగిసింది. ఎందుచేతనంటే వారు ఏలీయాను వెదకడం అనే వృథా పనిచేశారు కాబట్టి. ఈ సంఘటన అయిన తర్వాత ఎలీషా దేవుడు తనను ఏమిచేయమని చెబుతాడో అది తెలుసుకోడానికి యెరికో పట్టణంలో వేచియున్నాడు. ఆ మొట్టమొదటి అవకాశం వచ్చిన కొద్దికాలంలోనే ఈ అవకాశం తరలి వచ్చింది: ఆ పట్టణస్తులు అతనివద్దకు ఒక మనవి తీసుకొనివచ్చారు (19ఎ వచనం). ఎవరు ఎలాంటి సమస్యలో ఉన్నా వారు ఎలీషా వద్దకు నిస్సంకోచంగా వెళ్ళవచ్చు. అలాంటి వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్న వ్యక్తి అని ఎలీషాకు మంచి పేరున్నది. ఈ రోజున కూడ అలాంటివారు తనకు కావాలని దేవుడు చూస్తున్నాడు.

**శాపం**

వాళ్ళు యిలా ప్రారంభించారు, "ఈ పట్టణమున్న చోటు రమ్యమైనదని మా యేలినవాడవైన నీకు కనబడుచున్నది" (19బి వచనం). యొర్దాను లోయకు దక్షిణంగా ఉన్నది యెరికో మృత (ఉప్పు) సముద్రానికి వాయువ్య దిశగా ఉంది. (133వ పేజీలోని పటమును చూడు.) ఆ పాలస్తీనా అంతలోకెల్లా అతి పెద్ద స్వచ్ఛమైన జల నీటి బుగ్గలు "ఈ పట్టణం చుట్టూ ఉన్నాయి" (ప్రస్తుతం పాలస్తీనాను అయిన్ ఎస్ సుల్తానా అని పిలుస్తున్నారు). ఇది ఒక పర్ర కఠినమైన నేలలో నీటి మడుగుగాయున్నది. "ఈత చెట్లుగల యెరికో లోయ చుట్టు మైదానము [ద్వితీయోపదేశకాండము 34:3] మేడి చెట్టు [లూకా 19:4], దూరమునుండి అనగా మోయాబు పర్వత శ్రేణులనుండి సుగంధ పరిమళవాసనలు వెదజల్లుతుంటే యిక యెరికో ఎంత 'మనోహరమైన స్థలమో' అర్థమవుతుంది."[1]

ఏది ఎలావున్నా యెరికో ప్రజలకు ఒక సమస్యవున్నది: "నీళ్లు మంచివి కావు, అందుచేత భూమి నిస్సారమైనది" (19సి). "చెడు" అను హెబ్రీ పదం అంటే "దుష్టత్వం"[2] అని. JB అనువాదంలో "మలినమైన" అనివున్నది. ఆ మలినమైన నీరు "నీటిబుగ్గ"నుండి (21 వచనం) – స్వచ్ఛమైన నీటి బుగ్గ అని చెప్పబడినది బహుశ అదేనేమో.

19వ వచనంలో అనువాదం చేయబడిన హెబ్రీ పదం "ఫలవంతముకాని" అని, 21 వచనంలో ఫలవంతము కాని స్థితి అనబడిన మాటలు "అకాల ప్రసవము" అనబడి హెబ్రీ మూలార్థంనుండి వచ్చినవి. కొందరు ఇది నిస్సారమైన భూమి గురించి చెప్పబడినదని భావిస్తారు; కాని డోనాల్డ్ వైస్‌మెన్ గారి ఉద్దేశాన్ని బట్టి "హెబ్రీ భాష భావం వ్యక్తుల గురించి పెంపుడు జంతువుల గురించి చెప్పేటప్పుడు సహజంగా మాట్లాడతారని."[3] యిక్కడ CJB అనువాదం బట్టి చూస్తే "భూమి అకాల పంటలు పండుతుందని." భూమికి ఏదైనా సంభవిస్తే అదే ఆ ప్రజలకు కూడ సంభవిస్తుందని, ఈ నీటి కాలుష్యం కూడ యిరువురికి చెరుపు చేస్తుంది కూడ.

ఈ నీటి కరువు బహుశ రెండు పురాతనమైన శాపములవల్ల సంభవించియుంటుంది. మొదటి శాపం మోషే నోటనుండి వెలుపడ్డ శాపమే. మోషే ఇశ్రాయేలు ప్రజలతో యిలా

అన్నాడు, “నేను నేడు నీకాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను కట్టడలను నీవు అనుసరంచి నడుచుకొనవలెనని నీ దేవుడైన యెహోవా సెలవిచ్చినమాట విననియెడల ఈ శాపములన్నియు నీకు సంభవించును” (ద్వితీయోపదేశకాండము 28:15). ఆ శాపంలో ఒకటేమంటే: “నీ గర్భఫలము, నీ భూమి పంట, నీ ఆవులు, నీ గొఱ్ఱె మేకల మందలు శపింపబడును” (18 వచనం).

రెండవదిగా, యెరికోను నాశనం చేసిన తర్వాత యెహోషువ ఒక ప్రత్యేకమైన శాపాన్ని ప్రకటించాడు: “ఆ కాలమున యెహోషువ జనులచేత శపథము చేయించి వారికిలాగు ఆజ్ఞాపించెను – ఎవడు యెరికోపట్టణమును కట్టించపూనుకొనునో వాడు యెహోవా దృష్టికి శాపగ్రస్తుడగును” (యెహోషువ 6:26ఎ). ఆ శాపాన్ని వమ్ము చేసినట్టుగా, అహాబు ఏలుబడిలో యెరికో పునర్నిమించబడింది (1 రాజులు 16:34). ప్రజలు దేవుని వాక్యాన్ని గౌరవించలేదు; అందుకు ఫలితంగా యెరికో పురవాసులు బాధ అనుభవించారు. ఈ దుస్థితిని గురించి యఫ్. డబ్యూ. కృమ్మాచర్ యిలా వర్ణించాడు:

> ఒకనాడు ఆ యొక్క సారవంతమైన భూమి విస్తారమైన వృక్ష కోటికి, ఎంతో ఫలభరితమైన అనేక పంటలకు పుట్టినిల్లుగా విలసిల్లింది. ఆ పుణ్య భూమి, పవిత్ర భూమి కాని యిప్పుడు వాళ్ళ వృక్షములు కృంగినేలకు వంగిపోతున్నాయి. ... [కాని] ఆయా ఉద్యానవనములు విరుఝూమరలు విరజిమ్మడానికి నిరాకరించాయి; ఆనాడు పశువుల మందలు కడుపార మేసిన పచ్చని పచ్చిక బయళ్లు లేక చిక్కి శల్యాలవుతున్నాయి; గొఱ్ఱెల మందలు వాటి పసికూనలను అర్థాంతరంగా దొడ్డిలోనే విడిచివెళుతున్నాయి; మరియు ప్రజలైతే ఆయా రోగాలచేత పీడింపబడుచున్నారు. అకాల మరణానికి గురౌతున్నారు.[4]

ఈ విధంగా ఆ పట్టణవాసులు వచ్చి ఎలీషా సహాయాన్ని అర్థించారు.

## స్వస్థత

ఎలీషా వారితో యిలా అన్నాడు, “క్రొత్త పాత్రలో ఉప్పు వేసి నాయొద్దకు తీసికొని రండని వారితో చెప్పెను” (2 రాజులు 2:20ఎ). క్రొత్త పాత్ర ఎందుకు? బహుశ అది ఎవరూ వాడుకొన్నది కాకుండ ఉండటానికోసం.[5] ఉప్పు ఎందుకు? బహుశ అది ఇశ్రాయేలు ప్రజలు దేవునితో నిబంధన సంబంధం కలిగివున్నారని గుర్తు చేయడానికైయుండవచ్చు (చూడు లేవీయకాండము 2:13). ఇదంతా చెప్పిన తర్వాత కూడ మనం ప్రశ్నించవచ్చు ఆ క్రొత్త పాత్ర ఏమిటి, ఉప్పు నీటిని శుద్ధిచేయడానికోసం. ఆ ఉప్పు సంగతేంటి? అని. యెరికో ప్రజలు ఉప్పు సముద్రానికి పదిమైళ్ళ దూరంలో జీవిస్తున్నారు. ఉప్పు నీరనేది ఎదిగే మొక్కలను చంపటానికేనని ఏ పచ్చనిది ఉప్పుకింద బలాదూర్ అని ఆ ప్రజలకు బాగా తెలుసు. ఒకవేళ ఉప్పుకు శుద్ధిని చేయు లక్షణాలున్నప్పటికి దాన్ని ఆ ప్రవహించే నీటి మీద వేస్తే ఆ ఉప్పు పడిన దగ్గర ఆ పరిమాణంలో పనికి రావచ్చునేమో గాని గలగల పారే ఆ జలాన్ని మొత్తాన్ని శుద్ధిచేయలేదుగదా! అయినా ఆ ఒక్క క్షణంలో నీరు శుద్ధి అయితే అవుతుంది, మరి తర్వాత? అరణ్యంలో ప్రయాణం చేయునప్పుడు మోషే ఒక సందర్భంలో చెడు నీటిని మధురం చేయడానిక ఒక చెట్టు కొమ్మను వాడినాడు.

అదే విధంగా ఎలీషా కూడ ఈ క్రొత్త పాత్రతో, ఉప్పుతో ఈ ప్రయోగం చేశాడు అని నేను చెప్పగలను (నిర్గమకాండము 15:22-25). అయినప్పటికి వాస్తవంగా చూస్తే ఈ

క్రొత్త పాత్ర, ఉప్పు, కొమ్మలు నీరు మంచిదైతేనేం చెడ్డదైతేనేం వాటికేం పట్టింది. కాబట్టి ఈ పద్ధతులు చిట్కాలు మనిషి యొక్క పద్ధతుల్లో లేవుగా దేవుని శక్తిలోనే యిమిడియున్నాయి (2 రాజులు 2:21బి చూడు).

అయితే ఎలీషా ఈ విధానాలన్ని అనుసరించడానికి వెనుక ఉన్న దేవుని *ఉద్దేశమేంటి?* బహుశ దీన్ని నిర్ధారణ చేసుకోడానికి మనం ఒకే ఒక సత్యాన్ని గమనించాలి: ఎవరైతే విధేయతతో కూడిన విశ్వాసాన్ని కనబర్చినట్టయితే ప్రభువు వారిని మెండార దీవిస్తాడని. క్రొత్త కుండ, ఉప్పును ఎలీషా తీసుకొని రాలేదు; అ పట్టణస్తులే ఆ పనిచేయాలని కోరినాడు. "ఒకవేళ గనుక వాళ్ళకి ఎందుకూ? అని ప్రత్యుత్తరమిస్తే లేదా ఎలీషా తెమ్మన్నవి మనవి చేసినవాడు గనుక లేనట్టయితే ఏమి జరిగేది: నీళ్లు అలాగే మలినమైవుండేవి, మరియు సమస్యలు సమస్యలుగా మిగిలిపోయేవి.

వారు ఈ విషయంలో వెనుకంజవేయకుండవున్నందుకు వారినెంతో మెచ్చుకోవచ్చు. వాళ్ళు ఆ పాత్రలో ఉప్పువేసి ఎలీషా దగ్గరకు తీసుకొచ్చారు (20బి వచనం). తరువాత, "అతడు ఆ నీటి ఊటయొద్దకు పోయి అందులో ఉప్పువేసి, – యెహోవా సెలవిచ్చునదేమనగా – ఈ నీటిని నేను బాగుచేసి యున్నాను గనుక యిక దీనివలన మరణము కలుగకపోవును. భూమియు నిస్సారముగా ఉండదు అనెను. కాబట్టి నేటివరకు ఎలీషా చెప్పిన మాటచొప్పున ఆ నీరు మంచిదైయున్నది" (21 వచనం). CJB ప్రచురణ "యిక ఆ నీరు చావుకుగాని, అకాల ప్రసవాలకుగాని కారణం కాలేదు."

2 రాజులు[6] గ్రంథకర్త యింకా యిలా వ్యాఖ్యానించాడు: "కాబట్టి నేటివరకు (గ్రంథకర్త జీవిస్తున్న దినాలలో) ఎలీషా చెప్పిన మాటచొప్పున ఆ నీరు మంచిదైయున్నది" (22 వచనం). అధికార పూర్వకమైన నివేదికలను బట్టి చూసినట్టయితే ఆ నీరు యిప్పటికీ – స్వచ్ఛంగా చల్లగా – ప్రవహిస్తూనే ఉన్నాయి. ఒకవేళ మీరు ఆ స్థలాన్ని దర్శించాలి అనుకుంటే దాన్ని "ఎలీషా కోనేరు" అనే పేరుతో మీకు చూపిస్తారు (యాన్ యస్ సుల్తాన్) మీరు ఆ నీరు త్రాగవచ్చునికూడ మిమ్మల్ని ఆహ్వానించడం జరుగుతుంది. T. E. McComisky చరిత్రకారుని ప్రకారం, "ఇప్పటికి ఆ నీటి ప్రవాహంనుండి ఉబుకుతున్న నీరు యెరికో చుట్టు ప్రక్కల ప్రజలకు గొప్ప జీవజలంగా ఉన్నది."[7]

దేవుడు తాను సహాయం చేయువాడనని, స్వస్థపర్చువాడనని నిరూపించుకొనుచున్నాడు (చూడు కీర్తనలు 103:3; 147:3; యెషయా 30:26). ఒకవేళ దేశం శపించబడియున్నట్ట యితే (ఇదే సంగతి అనిపిస్తుంది), ఆ శాపాన్ని దేవుడు ఎలీషా ద్వారా ఎత్తి వేశాడు. ఎవరైతే తన ప్రవక్తను గౌరవించారో వారిని ఆయన ఆశీర్వదించాడు. కృమ్మాచర్ అనే రచయిత ఆ దినాల్లో వెల్లువిరిసిన ఆనందాన్ని తన మాటలద్వారా యిలా చిత్రీకరించారు:

> అక్కడున్న పొలాలు గతంలో ఉన్న సారవంతమైన స్థితికి తిరిగివచ్చాయి, మనుష్యులు ఎక్కడలేని ఆనందోత్సవాలతో జీవనం సాగిస్తున్నారు, ఎంతో ఉత్తేజవంతంగా వారి వారి కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు. గతంలో ఉన్న ఎడారి మనస్తత్వభావాలు ఆచూకి ఏకోశాన కనబడడం లేదు; ఇప్పుడు యెరికో పురవాసులలో ఎక్కడాలేని ఆనందం విరబూసింది; యువకులు, వృద్ధులు వారివారి కార్యకలాపాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటున్నారు. వారిలో ఎక్కడాలేని ఉత్సాహం, చక్కని చిరునవ్వు వారి పెదాలపై తాండవిస్తుంది, కోతపనివారి, కోతపనివారుల యొక్క కేరింతలు ద్రాక్షావనాలమయమైన పర్వత శ్రేణుల

శిఖరాల గుండా మార్మోగుతున్నాయి. గొఱ్ఱెల కాపరి ఒంటరిగా చల్లని గాలికి కూర్చుని తన పిల్లనగ్రోవి వాయించుకుంటుంటే ఆ శ్రావ్య సంగీతానికి అతని చుట్టూ గొఱ్ఱెపిల్లలు చెంగు చెంగున గంతులేస్తున్నాయి. స్థానిక వ్యవసాయ దారుడు త్వరలో విస్తారమైన కోత వస్తుందన్న వాగ్దానాన్ని బట్టి ఎంతో ఉవ్విళ్ళూరుతున్నాడు. దారినబోయే బాటసారి యెరికో మధురమైన నీళ్లు కడుపార తాగి దప్పిక తీర్చుకొని తన జీవితం పావనమైనంతగా ఉబ్బి తబ్బిబైపోతున్నాడు.[8]

## అగౌరవపరచినవారికి శాపం తప్పదు: ఎగతాళి చేసేవారిని దాడి చేసారురు (2:23, 24)

ఎలీషా జీవితంలో ఒక వివాదాస్పదమైన సంఘటనకు మనం వస్తున్నాము: ఎలుగుబంట్లు వచ్చి ప్రవక్తను హేళన చేసిన బాలుర పై ఎగబడినప్పటి సంఘటన అది. ఏలీయాలాంటి ఉద్ధృతమైన పరిచర్యయకు యిది సరిపోతుందేమోకాని, సహాయ సహకారాలందించే విధానమైన ఎలీషా పరిచర్యకు అది సరిపోదు. KJV ప్రచురణ ఈ సందర్భం గురించి ప్రవక్తను హేళన చేసినవారు "బాలురు" "చిన్నపిల్లలు" అని తెలుపుచున్నది (2 రాజులు 2:23; KJV). "ఈ ప్రియమైన అమాయకపు పిల్లలమీద" ఎక్కడలేని జాలిని ఒలకబోయటం గురించి వినడమనేది మనకేమి క్రొత్త కాదు.

సరే ఈ పిల్లలు అమాయకులో అమాయకులు కాదో అన్నదాన్ని గురించి మనం చర్చించుకుందాం గాని – ప్రస్తుతమైతే పరశుద్ధాత్ముడు ఎలీషా జీవితంలో యిలాంటి సంఘటన ఎందుకు చూపించాడా అన్న విషయం మనం ఆలోచిద్దాం. ఈ సంఘటన చేర్చబడింది బహుశ ఎలీషా దేవుని యొక్క పరిశుద్ధమైన ప్రతినిధి అని స్థిరపరచడానికై యుంటుంది. అతడు అన్నిటికి తలూపుతూ అంగీకరిస్తూ సహాయం చేసే మనసుగలవాడు అయినంత మాత్రాన అతడు బలహీనుడు కాదు. అతడు దేవుని యొక్క ప్రతినిధిగా ఎంతో గౌరవించబడాలి. ఎవరైనా అతన్ని తిట్టినట్టయితే అది వారి నాశనానికే సుమా!

## అగౌరవపరచే ఎగతాళి

"ఎలీషా యెరికోనుండి బేతేలుకు ఎక్కిపోయెను" (23ఎ వచనం). అంటూ ఈ కథ ప్రారంభమవుతుంది. యిక్కడ ఒక మాట "ఎక్కి పోయెను" అనే మాట ప్రాముఖ్యమైనది. ఎక్కడమంటే అది ఎత్తైన స్థలమైయుండాలి, ఔను యొర్దాను లోయనుండి బేతేలుకు ఎక్కిపోవలసి వస్తుంది (పటాన్ని చూడు). కొన్నాళ్ళ క్రితమే ఏలీయా, ఎలీషాలు ఆ ప్రవక్తల పాఠశాలను దర్శించారు. మరియు ఈ విద్యార్థులు కూడ ఏలీయా గారు త్వరలో పైకెళ్ళి పోతాడని ("కొనిపోబడతాడనే") సంగతి ఎరిగియున్నారు (చూడు 2:2, 3). బహుశ ఎలీషా కూడ ప్రవక్త శిష్యులకు అసలేం జరిగిందో అన్న విషయాన్ని తాను వారికి స్పష్టం చేయడానికి కోరుకొనియుంటాడు.

ఇశ్రాయేలు చరిత్రలో బేతేలు ఒక పరిశుద్ధ పుణ్యక్షేత్రం. యాకోబు తన దర్శనంలో పరలోకానికి భూమికి మధ్య నిల్చిన ఆ నిచ్చెనను చూచింది యిక్కడే. ఆ స్థలానికి అతడు "బేతేలు" అను పేరు పెట్టినాడు. "బేతేలు" అనే పదం "ఇల్లు" అని అర్థం వచ్చే హెబ్రీ పదంతో సమ్మిళితమైయున్నది (అదే ఆంగ్లంలో "బేతే" దీనితో "దేవుడు" (*el*) అంటూ దేవుని సూచించడానికి సామాన్యంగా వాడడం జరుగుతుంది. కాబట్టి దీని అర్థం "దేవుని ఇల్లు" (ఆదికాండము 28:10–19). ఎంతో విచారకరమైన విషయమేమంటే, దేవుని

యిల్లుగా ఉండాల్సింది బదులు, దేవుడు లేని విగ్రహారాధనకు స్థావరంగా మారింది. రాజైనా యరొబాము ఒక బంగారు దూడ ప్రతిమను బేతేలులో నిలిపి, ఈ పట్టణం ఉత్తర ఇశ్రాయేలు రాజ్యాల్లోకల్లా ఈ పట్టణాన్ని విపరీతమైన విగ్రహాల ఆరాధనకు కేంద్రస్తానంగా చేశాడు (1 రాజులు 12:26–33; చూడు ఆమోసు 3:14; 4:4, 5).

ఎలీషా బేతేలు పట్టణాన్ని సమీపిస్తున్నప్పుడు, "బోడివాడా ఎక్కిపొమ్ము, బోడివాడ ఎక్కిపొమ్మని అతని అపహాస్యము చేయగా" (2 రాజులు 2:23బి). NASB అనే ప్రచురణ "చిన్న పిల్లలు" అనడానికి బదులు "బాలురు" అంటుంది. "బాలురు" అన్న హెబ్రీ పదం అనువాదం పాత నిబంధనలో యువకులు అనే అర్ధంతో వాడబడినది. యేసేపు ముప్పై సంవత్సరములు కలవాడై ఉన్నప్పుడు ఏక వచనం ఉపయోగించబడెను (ఆదికాండము 41:12). బోయజు పొలం కోసే కోత పనివారినుద్దేశించి చెప్పబడింది (రూతు 2:15). అబ్షాలోము (2 సమూయేలు 18:5), యిర్మీయా (యిర్మీయా 1:6, 7), మరియు అహాబు సైన్నికులు (1 రాజులు 20:14). 2 రాజులు 2వ అధ్యాయంలో చెప్పబడిన "బాలురును" గురించి పెక్కుమంది వ్యాఖ్యానకర్తలు ఎలా అభిప్రాయపడుతున్నారంటే, ఈ బాలురనబడినవారు పన్నెండునుండి ఇరవై సంవత్సరాల ప్రాయంలో ఉన్నారని అంటున్నాడు. వాళ్ళు ఆట కాయి కుర్రవాళ్ళని మాత్రం వారిగురించి అనుకోవద్దు. అదిగాక, యెహోవా ప్రవక్తలలో ఒకనిని భయపెట్టడానికి పట్టంగట్టుకున్న ఒక అల్లరి యువకుల మూక అని భావించండి. యిలాంటి రకాలను మనం చెప్పుకోవాలనుకుంటే అబ్బో ఎన్నెన్నో పదాలు వాడుతుంటాం: "కిరాతకులు," "దుష్టులు," "పొగురుబోతులు," "దారిగాచే దొంగలు," "ఆటకాయి కుర్రాళ్ళని." యిలా ఎన్నెన్నో చెప్పుకోవచ్చు. బహుశ మీరున్న సమాజంలో కూడ యిదే రకాలు మీకు ఎదరౌతుండవచ్చు. యిక్కడ పసివాళ్ళ, అమాయకత్వం అంటూ ఏమి లేదు; గాని బాధ్యతగల వ్యక్తులు.

ఒక చిత్రాన్ని మీ మనస్సులో చిత్రించుకోండి. ఎలీషా గారు బేతేలు పట్టణానికి వస్తున్నాడన్న వార్త ఆ నోట ఈ నోట ప్రబలింది. దురదుష్టవశాత్తు ఆ వార్త ఈ వీధి మూకలు, దారిగాచే దానయ్యల చెవుల్లో పడనే పడింది. ఇక వాళ్ళు రంగంలో దిగకుండా ఉంటారా. ప్రవక్త ఆ పట్ట ణంలో అడుగు పెట్టాడో లేదో ఈ కిరాతకులు ఆ ముఖద్వారందగ్గరే ప్రవక్తను ఎదుర్కొన్నారు. యిక్కడ ఈ "నలభై రెండు" అనే సంఖ్య ఈ కథలో వాడబడింది (2 రాజులు 2:24); బహుశ ఈ హేళనగాళ్ళు పెద్ద గుంపునుండి కొద్ది మందే బయటికొచ్చారేమో (ఎందుకంటే ఆ ఎలుగు బంట్లు వెంటపడుతుంటే తప్పించుకోడానికి పెద్ద గుంపు పారిపోతుయుండొచ్చని నేననుకొంటున్నాను) ఆ గుంపు వందల్లో ఉండయుండవచ్చు. నేను చిన్నవానిగా ఉన్నప్పుడు నన్నెంతో మంది హేళన చేశారు, బహుశ మీకు ఇదొక అనుభవమైయుండి యుండవచ్చు. నీవెనుక *వందలాది మంది* పడుతుంటే ఆ పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుంది. అది నన్ను నిన్ను భయకంపితులను చేయదా చెప్పండి!

ఈ యువకులు ఎలీషాను చూసి పెద్దగా కేకలు వేశారు, "బోడివాడా, ఎక్కిపో బోడివాడా; ఎక్కిపో!" అని అరిచారు. యిక్కడ "ఎక్కిపో" అన్న మాట ఏలీయాకు మాత్రమే వర్తిస్తుంది. ఎలీషా వార్త అంతా పాకిపోంది. యువకులకు బాగా అపనమ్మిక ఏర్ప డింది: "నీ యజమానుడు పరమునకెత్తబడినాడని నిరూపిస్తున్నావు మరి నీవు కూడ ఎందుకు వెళ్ళకూడదు?" (NCV ప్రచురణ చూడండి.) యిక్కడ ఎలీషా చేస్తున్న ప్రయాణం కూడ

ఏలీయాలాంటిదే. 23వ వచనాన్ని బట్టిచూస్తే అతడు యెరికోనుండి బేతేలుకు వచ్చిన సంగతి అందుచేత వాళ్ళు, "ఇక్కడెందుకు ఆగిపోతావు యింకా ముందుకు సాగిపోవెందుకు వెళ్ళు!" అని పురమాయిస్తున్నారు. రెండు విధాలుగా వారు మాట్లాడిన తీరును బట్టిచూస్తే ఎలీషాకు బేతేలు ప్రవేశించాడానికి ఆహ్వానంలేదని తెలుస్తుంది.

వారు ఎలీషాను "బోడివాడా" అని సంబోధించారు అదే CJB ప్రచురణలో "బోడివాడా ఎక్కిపో! బోడివాడా ఎక్కిపో!" నా బోడి తనం గూర్చి నేను ఎగతాళి చేసుకుంటూ ("నాతల తెల్లబారిపోవాలనుకుంటాను; గాని, వెంట్రుకలు రాలిపోవాలని మాత్రం యిష్టపడను"), నానెత్తి మీద ఎండ పడి తల తళతళలాడుతుంటే ప్రజలు, అబ్బో "ధగధగ" మెరిసిపోతుంది నీతల అంటూ కామెంట్ చేస్తుంటే కొంచెం మురిసిపోయేవాణ్ణి ("వాళ్ళ పొగడ్తలు ఆంతర్య అర్థం కాక గుడ్డిగా నమ్మేవాణ్ణి"). ప్రస్తుతం ఆషామాషిగా ఆటకాయితనంగా తీసుకొనేది ఎలీషా రోజుల్లో ఎంతో సీరియస్‌గా ఎంతో అగౌరపరచినట్టుగా భావించేవారు. పండితులు చెప్పేదేమంటే యూదుల్లో బోడితనం చాలా తక్కువ ఎక్కడో ఒకరో యిద్దరో ఉంటారు. అసలు బోడితనం అనేది చాలా సిగ్గు అవమానకరంగా భావించబడేది (యెషయా 3:17, 24).

సరే ఈ యువకులు మాట్లాడిందంత ఏమంత ముఖ్యమైందికాదు. ఎవరైనా నష్టపోయిన, లేక నిస్సహాయులైన, వ్యక్తి చుట్టూ పిల్లలు, పెద్దలు జనమంతా మోగడం మనం సామాన్యంగా చూస్తుంటాం. అప్పుడిలా అందరూ తలా ఒక మాట హృదయంలో గుచ్చుకొనేలా అంటుంటే, కొందరిలోని ద్వేషభావాలు వ్యక్తపరచేస్తుంటే వాళ్ళ భావాల్లో వాళ్ళు, వాళ్ళ మాటల్లో వారివారి భావాలను చదవగలము.

బేతేలులో జరిగే విగ్రహారాధనలను ప్రవక్తలు ఖండించారు (1 రాజులు 13:1, 4); ఇప్పుడు ఆ పొగరుబోతు కుర్రాళ్ళు ఎలీషా మీద దెబ్బతీయాలని చూస్తున్నారు. వ్యాఖ్యానకర్తయైన మాత్యూ హెంద్రీ ఈ విషయం గురించి యిలా సలహాయిస్తున్నాడు, "ఈ పిల్లలు వాళ్ళకెవరో వారికి చెప్పింది వాగుతున్నారు. విగ్రహారాధికులైన వారి తలిదండ్రులు వీరికి అన్ని బూతుమాటలు నేర్పించారు. ప్రవక్తలతో దుర్భాషలాడ్డం, చెడ్డచెడ్డ పేర్లతో వారిని తూలనాడ్డం చేస్తున్నారు. ఈ కుర్రకారు పెద్ద చిన్న బేధంలేకుండ అందరిచుట్టూ మూగి అల్లరిచేయడం బాగా నేర్చుకున్నారు."[9] కొంతమంది తల్లిదండ్రులైతే వాళ్ళ పిల్లలకు చెడ్డ మాటలు నేర్పించడం, చెడు కార్యాలు చేయడానికి ప్రోత్సహించడం యింకా జరుగుతునే ఉంది. ఇతరులను ద్వేషించడానికి బాగా అలవాటుపడ్డారు, పెద్ద చిన్న ఏ జాతివాడో ఏ తెగవాడో సమాజంలో ఒక అధికారి అయినా కూడ లెక్కచేయక అందరిని ద్వేషించడానికి పూనుకొన్నారు, ప్రోత్సాహపరచబడుచున్నారు. ప్రతి మనిషి దేవుని పోలికలో చేయబడ్డారు అన్న సంగతి తలిదండ్రుల ద్వారా నేర్పించబడతారో ఆ పిల్లలు ఎంతో ధన్యులు (ఆదికాండము 1:26, 27; 9:6; చూడు 1 పేతురు 2:17; NIV).

అసలైన సమస్య ఏమంటే ఈ యువకులు మర్యాదలు నేర్చుకోలేదు. పెద్దవాళ్ళంటే వారికి మర్యాద లేదు. ఏదైనా దుర్భలత్వము, లోటు అనేది కనబడితే వారు సహించరు జాలి ప్రదర్శించరు. దేవుని యొక్క ప్రవక్తకు గౌరవమర్యాదలు లేవు. వారికి ఎప్పుడైతే దేవుని మీద భక్తి బావాలు లేవో అది యిక వారి జీవితాల్లో అన్నింటిపట్ల అగౌరవాన్ని ప్రదర్శించడానికి దారితీసింది.

ఒక విచారకరమైన విషయమేమంటే, ఈ రోజుల్లో కూడ అమర్యాద అనే పాపం యింకా

పొంచే ఉంది. కొంతమంది పిల్లలు వారివారి తల్లిదండ్రులను గౌరవించలేని స్థితిలో యున్నారు (ఎఫెసీయులకు 6:1-3), కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లలను గౌరవించలేకపోతున్నారు (ఎఫెసీయులకు 6:4). కొంతమంది భార్యలు వారి భర్తలను గౌరవించలేకపోతున్నారు (పేతురు 3:1-6), యిక కొంతమంది భర్తలైతే వారి భార్యలను గౌరవించలేక పోతున్నారు (1 పేతురు 3:7; NIV). కొంతమంది ఉద్యోగస్తులు వారి యజమానులను గౌరవించడం లేదు (1 పేతురు 2:18; ఎఫెసీయులకు 6:5-8), కొందరు యజమానులు వాళ్ళ పనివారలను గౌరవించడంలేదు (ఎఫెసీయులకు 6:9). కొందరు ఎదుటివాళ్ళ ఆస్తిపాస్తులను గౌరవించరు - ఆస్తులు, భూములు ఆక్రమించడం, కొల్లగొట్టడం, దోపిడీలు, యిలా ఎన్నెన్నో రీతిలుగా మనకు రుజువు చేస్తుంది (రోమీయులకు 13:9). కొందరికి ఎవరైనా చక్కని పేరుపెట్టుకుంటే అదీ సహించరు. వారిని హేళన చేస్తూ వెనకాలవాటి తాటి ఆకులు కడుతుంటారు, అంతా గుసగుసలు, గూడుపుటానాలు (1 పేతురు 2:1). ఈ అగౌరవాల అప్రతిష్ఠల విస్తృతకు మూలస్థానం ఏది? ఎలీషా రోజుల్లో ఎలా ఉవ్వెత్తున లేచాయో అలాగే ఈ రోజున దేవుణ్ణీ, ఆయన వాక్యాని తృణీకరించడం బాగా అలవాటై పోయింది. అయినప్పటికి దేవుడు అందుకే ఎంతో కాలం క్రితమే అడిగిన ప్రశ్ననే అడిగాడు, “నాకు రావలసిన ఘనత ఏమాయెను” (మలాకీ 1:6).

**కోరుకున్న ఫలితాలు**

కొన్ని సార్లు మూకలు (గుంపులు) చేసే అల్లర్లు హెచ్చురేగిపోతుంటాయి. అవతలవారిని కించపరచే కేకలు, రాను రాను అల్లరిమూకలు రాళ్ళు విసరడానికి కూడ వెనుకాడరు. కర్రలు, బురద నీరుచల్లుకుంటు, యిక యేది చేతికి దొరికితే అది విసరుకోవడం. ఈ గుంపు రానురాను మాటమీద మాటవిసరుకోవడానికి మంచి నష్టానికి కాలు దువ్వుతారు. యిక్కడ వాక్యం ఏం చెబుతుందంటే, “ఎలీషా తన వెనుకకు తిరిగి చూచినప్పుడు వారిని చూచాడు” (2 రాజులు 2:24ఎ). వాళ్ళు అతనికి వెనుక చాలా దగ్గరగా వెంబడిస్తున్నారు. వాళ్ళ మాటలతో అతన్ని చిత్రహింసలు చేసినంతగా చేశారు. యిక్కడ జరుగుతున్న పరిస్థితిని చూస్తే మొదట్లో ఎలీషా వారి మాటలు అంతగా పట్టించుకున్నట్లు కనిపించలేదు. అతని వెనుక వాళ్ళు దొమ్మిగా అతని మీదపడినంతగా చేస్తున్నప్పుడు పరిస్థితులు చేయిదాటి పోయినట్లుగా గమనించిన అతడు టక్కున వెనక్కి తిరిగి వారిని చూచి “యెహోవా నామమున వారిని శపించెను” (24బి వచనం).

“**యెహోవా** నామమున వారిని శపించడం” అంటే వాళ్ళతో వ్యవహరించమని ప్రవక్త దేవుని కోరుకోవడం. ఇలా శాపం పెట్టాడనే ఎలీషాను వివరించడం జరిగింది. యిక్కడ మూడు రకాలుగా విమర్శలు చేయడం జరిగింది. మొట్టమొదటిగా గుర్తుంచుకొనండి, ఎలీషా పాత నిబంధనకు చెందినవాడని. క్రొత్త నిబంధనలో “మిమ్ములను శపించువారిని దీవించండి. దీవించుడి గాని శపించవద్దు” అని ఉంది (రోమీయులకు 12:14). ఎలీషా మాత్రం క్రొత్త నిబంధనకు కట్టుబడిమాత్రం లేదు.

రెండవదిగా మోషే ధర్మశాస్త్రం ఏం చెబుతుందంటే దేవుని ప్రవక్తలు (అంటే ఆయన పక్షంగా మాట్లాడేవారు) ఆయన ప్రతినిధులు. వారిని గాని వారిచ్చే సందేశాన్ని గాని అగౌరవపరచినట్టయితే ఆయన్నే అగౌరవపరచినట్టే (ద్వితీయోపదేశకాండము 18:19). దేవుని

అగౌరవపరచినట్టుగా ఎవరైనా మాట్లాడినారంటే వారు చావవలసిందే (లేవీయకాండము 24:16). 2 దినవృత్తాంతములు 36:16లో ఇశ్రాయేలు ప్రజలను దేవుడు ఎందుకు చెరలోకి పంపించవలసివచ్చిందో అన్న కారణాన్ని గురించి గ్రంథకర్త వ్రాస్తున్నాడు: "వారు దైవ వర్తమానికులను నిత్యం హేళన చేశారు. వాళ్ళ మాటలను పెడచెవినిబెట్టారు. ఆయన ప్రవక్తలను ఎగతాళి చేశారు. అందుచేత దేవుని ఉగ్రత వారిపై నిలిచింది." అదే విధంగా ఎవరైతే ఎలీషాను హేళన చేశారో వారు ధర్మశాస్త్ర ప్రకారం దేవున్నే హేళనకు గురిచేశారు అందుచేత వారు దేవుని ఉగ్రతకు అర్హులైయున్నారు.

మూడవదిగా, దేవుడేం చెయ్యాలో అన్నదాన్ని ఎలీషా దేవునికి నిర్దేశించాడనట్టు లేదు. అది అతడు దేవునికే వదిలిపెట్టినాడు.

దేవుడేం *చేశాడు?* దేవుడు వారిని పట్టించుకోకుండ వదిలిపెట్టలేదు, "ఆ వాళ్ళ అల్లరేముందిలే"? "ఆ పిల్లలదేముందిలెండి" అంటూ చిరునవ్వుతో స్పందించలేదు. కాదు, కాదు దేవుడు వారిని గట్టిగా హెచ్చరించాడు, "మీరు ... నాకు విరోధముగా నడిచినయెడల ... మీ మధ్య అడవి మృగములను రప్పించెదను; అవి మిమ్మును సంతానరహితులుగాచేయును" (లేవీయకాండము 26:21, 22ఎ). బేతేలులోని తిరుగుబాటు దారులు, విగ్రహారాధికులైన తండ్రులు తల్లులు ఆ మాటల్లో వింతయేముందో తప్పక గ్రహించగలరు.

ఆ పట్టణానికి దగ్గర్లో అడవివున్నది, అంతా క్రూరమృగాల మయం. "అప్పుడు రెండు ఆడు ఎలుగుబంట్లు అడవిలోనుండి వచ్చి వారిలో నలువది యిద్దరు బాలురను చీల్చి వేసెను" (2 రాజులు 2:24సి). మనకు దగ్గర్లో గాని అడవి ఉంటే మనకు సరిగా నిద్రపడుతుందా చెప్పండి. ఎప్పుడు ఆ చీకటి బిళంలోనుండి భయంకర శబ్దాలు, దృశ్యాలు మన మనసులను తాకుతుంటాయి: ఎలుగుబంట్లు అల్లంత నోరు తెరుచుకొని పరుగులెత్తుతూ వాటిపంజాతో బాటసారులమీద తిరగబడటం ... వారి అరుపులు పెడబొబ్బలు గావుకేకలు, ... ఎలుగులు చేస్తున్న రక్తపాతం. తరచుగా పట్టణం యొక్క గవునులు ద్వారాల దగ్గర పొంచి మనుష్యులను చంపడం, చచ్చిపడిన శవాల దృశ్యాలు అక్కడవారికి కొత్తేమికాదు.

యిక ఆ నలుబది యిద్దరిని చీల్చి చెండాడిన విషయం ఎంత గోరమైనదో ఊహించలేం. కొందరు చచ్చియుండవచ్చు; కొందరు భయంకరంగా గాయ పడివుండోచ్చు. వారికి తగిలిన గాయం ద్వారా దేవుని ప్రవక్త ఎలీషాను హేళన చేసినందుకు ఎలాంటి శాస్తి జరిగిందో ఆ గాయాల ద్వారా గ్రహించగల్గియుంటారు. ఆ రోజు బేతేలులో మరువరాని రోజైయుండి యుండవచ్చు – ఆ పట్టణస్తుల మనసుల్లో ఈ సంఘటన చెరగని ముద్రవేసియుండవచ్చు.

దేవుని దగ్గరనుండి తీర్పు తప్పక ఉంటుందన్న విషయంలో ఎలాంటి అనుమానం చెందకండి. సామాన్యంగా ఎలుగుబంట్లు వాటిని ఎవరో భయపెడితేనో లేక బాగా ఆకలిగొని యుంటేనో తప్ప దాడిచేయవు. రెండేరెండు ఆడ ఎలుగుబంట్లు అమాంతంగా మందిలోకి దూరి భీభత్సం సృష్టిస్తూ నలుబది యిద్దరు కుర్రాళ్ళను చీల్చి చెండాడినాయంటే అదంత సహజమైన విషయమా. బేతేలు ఒక చేదు నిజాన్ని రుచిచూచింది, దాన్ని గురించే తదుపరి పౌలు ప్రస్తావించాడు: "మోసపోకుడి, *దేవుడు వెక్కిరింపబడడు*, మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" (గలతీయులకు 6:7; నొక్కి చెప్పింది నాది; ద్వితీయోపదేశకాండము 7:10 చూడు). ఈ ఎలుగుబంట్లు చేసినదానిని బట్టి మనం ఎవరిని నిందిద్దాం చెప్పండి? పాపం ఎలీషానెందుకు నిందిస్తారు. కాదు, ప్రభువునే "నిమిత్త మాత్రుడు క్షణభంగురమైన

మానవుడు సర్వజ్ఞానియైన దేవున్ని శపించడానికి సాహసించకూడదు సుమా!”[10]

తరుచుగా దేవుడు ఒక నూతన శకం ఆరంభమప్పుడు పరిస్థితులను తారుమారు చేస్తూ ఎంతో నాటకీయంగా సంఘటనలను సంభవించేట్టు చేస్తాడు, అంత మాత్రాన పాత సూత్రాలు సూచనలు మారిపోయాయని కాదు.[11] ఇశ్రాయేలీయులు అరణ్యములో దేవునితో నూతన అనుబంధాన్ని పెంపార చేసుకునేటప్పుడు నాదాబు, అబీహులు వేరొక అగ్నిని దేవుని సన్నిధికి తేగా వారు మరణించారు (లేవీయకాండము 10 అధ్యాయం). యెహోషువ ఇశ్రాయేలీయులకు నాయకుడుగా చెలామణి అవుతున్నప్పుడు ఆకాను అనేవాడు చచ్చాడు. ఎందుచేతనంటే, ప్రభువుకు ప్రతిష్ఠితమైన దాన్ని ఆశించి తీసుకున్నందుకు (యెహోను 7). దావీదు తన పరిపాలనా కేంద్రాన్ని యెరూషలేముకు మార్చుచున్నప్పుడు ఉజ్జా మందసాన్ని తాకినందుకు చచ్చాడు (2 సమూయేలు 6:1–7). నూతన శకం ఆరంభంలో సైతం దేవుని కోపాగ్ని అననీయ, సప్పీరాల మీద దిగింది. ఎందుచేతనంటే, పరిశుద్ధాత్మునికి వ్యతిరేకంగా అబద్ధమాడినారు కాబట్టి (అపొస్తలుల కార్యములు 5 అధ్యాయం). పైన పేర్కొన బడిన ప్రతి అంశంలో ఒక నిగూఢమైన సందేశము దాగి ఉన్నదేమంటే: “దేవుడేదైనా చెబితే ఆయన ఒక ఖచ్చితమైన ఉద్దేశంతోనే చెబుతాడు! నీవు దేవున్ని గౌరవించాలి, ఆయన చిత్తాన్ని గౌరవించాలి. ఒకవేళ అలా చేయని పక్షంలో దుఃఖాన్ని ఎదుర్కోవలసి వస్తుంది!”

బేతేలు నివాసులు ఈ పాఠాన్ని నేర్చుకున్నారా? మనకు అంత ఖచ్చితంగా తెలియదు గాని – మనకు తెలిసినంతవరకు తర్వాత వాళ్ళు ఎలీషాను గాని యిక ఏ ప్రవక్తను గాని హేళన చేయలేదు. బహుశ జరిగిన ఈ విషాదవార్త ఆ దేశమంతా ప్రాకిపోయివుండవచ్చు, ఎందుచేతనంటే తర్వాత *ఎవరూ ఎప్పుడూ* ఎలీషాను గాని మరియు దేవుని ప్రవక్తలెవరినిగాని వారు హేళన చేసినట్టు మనం చదవము. యిక్కడ సందేశం ఎంతో తేటగా ఉంది: “యెహోవాను గౌరవించినవారికి జీవము, ఆయనను అలక్ష్యము చేసినవారికి మరణము అని ఎలీషా పరిచర్య వివరిస్తుంది.”[12] “దేవుని అనుగ్రహమును కాఠిన్యమును … చూడుము” (రోమీయులకు 11:22ఎ; నొక్కి చెప్పింది నాది).

**ముగింపు (2:25)**

ఎలీషా బేతేలులో తన పని ముగించుకున్న తర్వాత (అది ఏపనైనా సరే), “అతడు అచ్చటనుండి కర్మెలు పర్వతమునకు వచ్చెను” (25ఎ వచనం). అది తన ఉపదేశకుని అఖండ విజయానికి సంకేతంగా ఉంది (1 రాజులు 18వ అధ్యాయం). ఈ కర్మెలు ఎలీషా తరచుగా వెళ్ళే ఏకాంత స్థలముగా మారింది (2 రాజులు 4:25). బహుశ అతడు ఆత్మీయ బలాన్ని పునరుద్ధరించుకొనే స్థలంగా ఉండియుండ వచ్చు. “అచ్చటనుండి పోయి (దాదాపు ముప్పై మైళ్లు) షోమ్రోనునకు తిరిగివచ్చెను” (2:25బి), అక్కడ అతనికొక ఇల్లువుంది (6:24, 32 చూడు). సమరయ పట్టణం, ఇశ్రాయేలు ఉత్తర రాజ్యానికి రాజధాని. అహాబు కుమారుడైన యెహోరాము యొక్క స్వస్థలం. ఆ దేశంలో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు ఎలీషాకు సమాచారం అందుతునే ఉంది – సరే ఆ విషయం గురించి రాబోయే పాఠంలో సవివరంగా నేర్చుకుందాం.

మనం ఈ పాఠంనుండి ఏం నేర్చుకుంటుంన్నాం? అంటే మనమేదో రెండు ఎలుగుబంట్లను మన చావడిలో కట్టేసి ఎవరైనా సువార్తను వ్యతిరేకిస్తే వారిమీదకు వాటిని

పురామాయించాలని కాదు. కాని, ఇంతవరకు మనం చర్చించుకున్న మౌలిక సత్యాలు అలా నిలిచివున్నాయి:

- దేవునికి గౌరవించు మరియు దేవునికి సంబంధించిన విషయాలు గౌరవించు – మరియు జీవించు.
- దేవున్ని అగౌరవపరచి, దైవిక విషయాలను అగౌరవపరచి – మరియు చావు.

దేవున్ని ఆయన వాక్యాన్ని గౌరవించడంలో విఫలులమయ్యామంటే, ఎంతో భీభత్సంచేస్తూ తిరుగుతున్న అడవి మృగాలు పాలిట పడడం చావడం అనేది తథ్యం; ఆయనకు అవిధేయత చూపించామంటే మనం ఆత్మీయంగ మరణించడానికి ఖాయం (ఎఫెసీయులకు 2:1). మరియు మనం గనుక "మారు మనస్సు" పొందలేకపోయామంటే నిత్య మరణానికి గురవుతాం (ప్రకటన 20:14, 15). పూర్వం మోషే ప్రజలతో, "నేను మీముందు ఈ రోజు జీవితాన్ని ... మరణాన్ని ఉంచాను" అని అన్నాడు (ద్వితీయోపదేశకాండము 30:15). ఇప్పటికిని మన ముందున్న పరిస్థితి అదే. మనం దేన్ని ఎంచుకుందాం?

---

సూచనలు

[1]G. Rawlinson, "2 Kings," *The Pulpit Commentary,* vol. 5, *1 & 2 Kings,* ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 23. [2]Donald J. Wiseman, *1 and 2 Kings: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1993), 197. [3]Ibid. [4]F. W. Krummacher, *Elisha, A Prophet for Our Times* (Grand Rapids, Mich.: Kregel Publications, 1993), 11. [5]Clyde M. Miller, *First and Second Kings*, The Living Word Commentary series, vol. 7 (Abilene, Tex.: A.C.U. Press, 1991), 314. [6]2 రాజులు గ్రంథకర్త ఎవరో మనకు తెలియదు – అందని దైవ ప్రేరేపితము కాని యూదుల ఆచార వాడుకను బట్టి చూస్తే అది యిర్మీయా వ్రాశాడంటారు. [7]T. E. McComisky, "Elisha, Eliseus," *The Zondervan Pictorial Encyclopedia of the Bible*, ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1975, 76), 2:291. [8]Krummacher, 14. [9]Matthew Henry, *Commentary on the Whole Bible*, ed. Leslie F. Church (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 401. [10]Miller, 315.

[11]Warren W. Wiersbe, *Be Distinct* (Colorado Springs, Colo.: Victor, 2002), 21. [12]J. H. Stek, "Elisha," in *The International Standard Bible Encyclopedia*, rev., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:71.